నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం | ఫిబ్రవరి 09, 2025 | www.navatelangana.com
1

10న మహాధర్నం జయప్రదం చేయండి

• వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర బడ్జెట్ కో నిరసనగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10న ఇందిరా పార్క్ దగ్గర జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు వి హనుమంతులు ప్రజలకు పిలుపునిచ్చారు.శనివారం మహబూబ్‌నగర్ మండలంలోని కోటకద్ర గ్రామంలో మహాధర్నకు సంబంధించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ తెలంగాణకు గుండు సున్న కార్పొరేట్లకు అనుకూలంగా ఉందన్నారు. ఈ బడ్జెట్ లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించ కుండ పేదలను ఈ పనుల నుంచి దూరం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం పూనుకుంటుందని మండిపడ్డారు.గత సంవత్సరం కేటాయించిన 86 వేలకోట్లు మాత్రమే ఈ సంవత్సరము బడ్జెట్లో పొందుపరిచారని దేశ వ్యాప్తంగా 6000 పైచిలుకు కోట్ల రూపాయలు కూలీలకు కేంద్ర ప్రభుత్వం బకాయి ఉందన్నారు.ఈ బడ్జెట్లో కార్మికులకు వ్యవసాయానికి వ్యవసాయ కూలీ లకు ఒరిగిందేమీ లేదని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులు బాగుపడే కొరకు బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఇచ్చిన ప్రాధాన్యత వేరే వేరే రాష్ట్రాలకు ఎందుకు ఇవ్వలేదని వారు మండిపడ్డారు.బడ్జెట్‌ను సవరణ చేసి ఉపాధికి మూడు లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రవేశ పెట్టాల్సిన బడ్జెట్లో అధిక ప్రాధాన్యత వ్యవసాయానికి వ్యవసాయ కూలీలకు ఇవ్వాలన్నారు.6 గ్యారంటీలో అమలు కొరకు సరిపడ బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టాలని కోరారు. అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, యాదయ్య పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ- నవాబ్‌పేట

మండల పరిధిలోని ఇప్పటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులై తమ ప్రతిభను కనబరిచారు.శనివారం తమ పాఠశాలలో ఒకరోజు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తలారి జశ్వంత్ జీహెచ్ఎంగా సంధ్య కలెక్టర్ గా నందినీ డీఈఓగా శైలజ డిప్యూటీ డీఈవోగా అఫ్రీన్ ఏఎంఓ గా యోగేష్ ఎంఈఓ గా వీరితో పాటు మరింత మంది విద్యార్థులు తమ సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులుగా ఎన్నుకోబడి సంబంధించిన సబ్జెక్టులలో తరగతిల వారీగా పాఠాలు బోధించి ఉపాధ్యాయులను ఆకట్టుకుని,ఉపాధ్యాయులతో ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఒక రోజు పదవిని చేపట్టి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. నిజజీవితంలో కూడా ఇలాంటి ఉద్యోగం పొందాలని భావించారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం రామకృష్ణ ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

ఆనాటి మధురక్షణాలు మరువలేనివి



నవతెలంగాణ- నవాబ్‌పేట

మండల కేంద్రములోని నవాబ్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1993-94 సంవత్సర పదవ తరగతి పూర్వ విద్యార్థులు శనివారం స్టార్ ఫంక్షన్ హాల్‌లో సమ్మేళనం ఏర్పాటుచేశారు.విద్యార్థి దశలో స్నేహితులతో ఉపాధ్యాయులతో సోదరభావంతో చదువుకుంటూ కొన్ని సందర్భాల్లో చేసిన చిలిపి చేష్టలు,ఆనాటి ఉపాధ్యాయులు నేర్పిన విద్యా బుద్ధులు గుర్తు చేసుకున్నారు. దాదాపు ముప్పై సంవత్సరాలు గడిచినా నేటికీ తమ స్నేహితులతో ఆనాటి ఉపాధ్యాయులతో ఒకే సారి కలుసుకోవడంతో వారి కళ్లలో ఆనందబాష్పాలు, నాటి మధుర జ్ఞాపకాలు చిరస్థాయిగా గుర్తుంటాయని తమ స్నేహాన్ని స్నేహంగా కాకుండా మంచి చెడులను కూడా పాలుపంచుకొనే విధంగా గుర్తుంచుకోవాలని చెప్పుకొచ్చారు.కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు ప్రమీల చంద్రకళ విద్యార్థులు పాల్గొన్నారు

పది పరీక్షల్లో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలి

-మోటివేషన్ ఆఫీసర్ మల్లయ్య

నవతెలంగాణ- నవాబ్ పేట

పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలంటే మెలకువలు పాటించాలి అని పరీక్షల మోటివేషన్ ఆఫీసర్ మల్లయ్య పలు రకాల సూచనలు సలహాలు సమయపాలన పాటించాలని ఆదేశాలు చేశారు.శని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవి తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసిన మోటివేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సబ్జెక్టుల వారీగా ముఖ్యమైన పాఠ్యాంశాలు ప్రశ్నలు జవాబులను సంబంధించిన ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ మెరుగైన ఫలితాలను పొందవచ్చు అని ఆదేశించారు. దీంతో పాటు మండల స్థాయిలో జరిగిన పోస్టర్, డ్రాయింగ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను మొదటి బహుమతి సంజన రెండవ బహుమతి చరణ్ తేజ్, మూడవ బహుమతి శ్రావణి, తమ ప్రతిభను కనబరిచారు. ఎంఈఓ నాగ్య నాయక్ డ్రాయింగ్ మాస్టర్ అన్వర్ లు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ నాగ్య నాయక్ జీహెచ్ఎంలు శాలువాచారి కస్తూర్బపాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, చౌడూర్ సూర్యతేజ, గీతాంజలి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీఆర్పీ జనార్ధన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లిలో అంతరాష్ట్ర కోళ్లపందాలు

• కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వచ్చిన పందెం రాయుళ్లు
• రూ. 50 లక్షలకు పైగానే పైపందెం
• దేవుడిపేరుతో కోట్ల రూపాయలు మయం
• ఏరులై పారుతున్న మద్యం

తెలకపల్లి మండలం పెద్దపల్లి గ్రామం వెంకటబుగ్గ నర్సింహస్వామి జాతర సందర్భంగా కోళ్లపందాలు జోరందుకున్నాయి. జాతరలు, ఉత్సవాలలో కోళ్ల పందాలతో పాటు నక్కిదువ్వ, లోపల బయట, మూడుపత్తాల ఆట, జోడీలు,రమ్మీ తదితర ఆటలతో కోట్ల రూపాయలను జూదంలో కోల్పోతున్నారు.కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి పందెం రాయుళ్లు వారం రోజుల క్రితమే వచ్చి ఇక్కడ గుడారాలు వేసుకున్నారు. కోళ్ల పందెం కోసం అన్ని సిద్ధం చేసుకొని రెండు రోజుల నుంచి ఆటను పోలీసులు, ప్రజాప్రతినిధుల పర్య వేక్షణలో ఆడుతున్నారు. పందెం ఆడుతుంటే పైపందెంలో కోట్ల రూపాయలను కుమ్మరిస్తున్నారు. ఒక్కో జంట కోళ్లపై రూ. 20 నుండి 50 లక్షల దాక పై పందెం పెడు తున్నారంటే ఏస్థాయిలో పందాలు నడుస్తున్నాయో మనకు అర్థం అవుతోంది. పందాలు కాయడం చట్టవిరుద్ధమని పైకి చెబు తున్నా.. అధికారులే జూదంకు సహ కరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.





నవతెలంగాణ మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

దేవుడి పేరుతో జరుగుతున్న బుగ్గస్వామి జాతరలో జూదంపేరుతో కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయి. కర్నాకట,ఆంధ్రప్రదేశ్‌ల నుంచి ఏసీ బస్సుల్లో కోళ్లను తీసుకొచ్చారు. ఇక్కడ ఏడు శిభిరాలు వేసుకొని మూడు ప్రదేశా లలో పందెం అడు తున్నారు. పందెం ఆడే సమయంలో ఇరు వైపుల పైపందెం కాస్తు న్నారు. ఒక్కో కోడి మీద రూ. 20 నుంచి 50 లక్షల దాక పందెం కాస్తు న్నారు. పందెంలో నెమలి, డేగ, కాకిడేగ, పింగలి, కాకినెమలి,రసంగి, అబ్రస్, సీతవ్వ, పర్ల, ఎర్రనెమలి, మైల తదితర కోళ్లను పందానికి తెస్తారు. ఇక్కడ పందెం చూడటానికి రూ.1000 లు టికెట్లు పెట్టారు.ఐదు రోజులు జరిగే జాతరకు రూ.3 లక్షలు వేలం పాడి వైన్ షాపు పెట్టారు. ఇక్కడ ఒక్కో బాటిల్ మీద రూ. 50 నుండి 100 వరకు అధికంగా మద్యాన్ని అమ్ముతున్నారు.

అధికారులు, నాయకుల ప్రేక్షకపాత్ర

బుగ్గస్వామి దగ్గర ప్రతి ఏటా కోళ్లపందెం జరుగుతుంది. కోట్లలో పై పందెం కాసి జూదం ఆడుతుంటారు. అయినా పోలీసులకు కాని ప్రజాప్రతినిధులు గాని ఏమాత్రం పట్టించుకోరు. మాజీ ప్రజాప్రతినిధుల సమక్షంలోనే ఆటలు ఆడటం మనకు అక్కడ కనిపిస్తోంది. ఇంత బాహటంగా జూదం జరుగుతున్నా.. పోలీసులది ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. ముఖ్యంగా వేలాది మంది సమక్షంలో వందల కోళ్లతో మూడు రాష్ట్రాల వారు ఇక్కడ జూదం ఆడుతుంటే నల్గురిపై కేసు పెట్టడం హస్యాస్పదంగా ఉందని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

జూదం ఆడితే నేరం

నరేష్, ఎస్ఐ, తెలకపల్లి, నాగర్‌కర్నూల్

పెద్దపల్లి మండల పరిధిలో జాతరలో జూదం ఆడుతున్నట్లు తెలిసి అక్కడికి పోలీసులు వెళ్లారు,. నల్గురిపై కేసు నమోదయ్యింది. చట్టరిత్యా నేరంగా పరిగణించే పనులు ఎవరు చేసినా చూస్తూ ఊరుకోం. ఎంతో నమ్మకంగా జరిగే జాతరను జూదం పేరుతో కాలుష్యం చేయ రాదు. ఎవరైనా చట్టాలను ఉల్లంగిస్తే చర్యలు తప్పవు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నవాబ్ పేట

మండల పరిధిలో ఉన్న కొండాపూర్ గ్రామానికి చెందిన ధార చెన్నమ్మ (55). శుక్రవారం ఆకస్మిక మరణం చెందడంతో ఆ కుటుంబానికి ఆర్థిక పరమైన ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని కొండాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కొత్తగొల్ల బాలకృష్ణయ్య రూ.2వేల అదేవిధంగా ఎస్సీ కాలనీ నాయకులు అందరూ కలిసి తమకు తోచిన సహా యంగా రూ.4వేల దార చెన్నమ్మ కూతురుకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ కొత్తగొల్ల బాలకృష్ణయ్య మాదాసు శాంతయ్య, మాదాసు బాలరాజు, మాదాసు కృష్ణయ్య, కోస్గి శంకర్, మాదాస కృష్ణయ్య,చెంచు చంద్రయ్య మాదాసు చెన్నయ్య పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్ పద్ధతి మార్చుకో పోతే సమ్మెకైనా సిద్ధం

• మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ తన పద్ధతి మార్చుకోకపోతే సమ్మెకైనా సిద్ధమని మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ హెచ్చరించారు.శనివారం మున్సిపల్ కార్మికులు ర్యాలీగా కమిషనర్ ఛాంబర్‌ను ముట్టడించి కమిషనర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ కమిషనర్ తన పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. సమ్మె కైనా సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. కార్మికుల పట్ల అసభ్యంగా అశ్లీలంగా కించపరిచే మాటలు ,కార్మికులపై చేయి ఎత్తడం, కుర్చీ లేపడం, ప్రజల ముందే అవమానపరచమేనని తెలిపారు. ఇలాంటివి మానుకోపోతే తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.అనంతరం సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ మున్సిపల్ చరిత్రలోనే ఎన్నడూ ఎరగని ఘటనలు కార్మికులు ఎదుర్కొంటున్నారని, ఆధిపత్య భావజాలంతోనే వల్గర్ మాటలు దూషణలు, దుర్మార్గ విధానాలు కమిషనర్ మానుకోవాలని హితవు పలికారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ ఎంతోమంది కమిషనర్లను కార్మికులు చూశారని, సావధానంగా నచ్చజెప్పి పనులు చేయించాల్సిన అధికారి పోలీస్ అధికారులను మించి వ్యవహరించడం తగదన్నారు. తన వైఖరి మార్చుకొని కార్మికులను గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల వెంకటేశు, ఎర్ర నరసింహులు మాట్లాడుతూ కార్మికులను చీమల కన్నా అధ్వానంగా కమిషనర్ చూస్తున్నాడని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ కార్మికులైనందువల్లె కించపరచడం, అవమానపరచడం, బెత్తం ఎత్తడం లాంటి పనులు చేస్తున్నాడని కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా అపరిష్కృతంగా పెట్టాడని తెలిపారు., సమస్యలు పరిష్కరించని కమిషనర్ కార్మికుల పట్ల దురుసుగా వ్య వహ రించడం మానుకో పోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం మేనేజర్ కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్, టౌన్ కార్యదర్శి రాజ్ కుమార్, భవనిర్మాణ కార్మిక జిల్లా కార్యదర్శి వరద గాలన్న, మున్సిపల్ యూనియన్ నాయకులు ప్రభాకర్, బాలరాజు, ఉదయ్ కుమార్ ,వెంకటయ్య, వెంకటేశు, తిరుపతయ్య ,చందు, చిన్న కృష్ణ ,శివరాజు, కేశవులు, కృష్ణ ,సాగర్ రాములు తదితరులు పాల్గొన్నారు.



కొత్త చట్టాలను అందరూ చదవండి

• జిల్లా ఎస్పీ డీ. జానకి

నవతెలంగాణ- మహబూబ్ నగర్

భారత ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన కొత్త చట్టాలను ప్రతి పోలీస్ అధికారి చదివి అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎస్పీ డి జానకి అన్నారు. శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులకు కొత్త చెట్టలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి. జానకి, మాట్లాడుతూ.. నూతన చట్టాల ప్రకారం కేసుల దర్యాప్తు, విదారణలో పాటించవలసిన నూతన, విధానాల మీద క్రింది స్థాయి సిబ్బంది నుండి ఉన్నత స్థాయి అధికార వరకు అందరు సంపూర్ణ సమజ్ఞానం, అవగహన కలిగి ఉండాలని ఎస్పీ పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు, కొత్త చట్టాల ద్వారా కేసుల విచారణ వేగంగా పూర్తవుతుందని, న్యాయ వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో నూతన చట్టాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలో పోలీస్ శాఖ నూతన చట్టాలను సమర్థంగా అమలు చేసే దిశగా ముందుకెళ్తుందని తెలిపారు.నూతన చట్టాలను సమర్థంగా అమలు చేయడానికి మహబూబ్‌నగర్ పోలీస్ శాఖ ఈలాంటి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను ఇకమీదట కూడా నిర్వహించబడునని తెలిపారు. లీగల్ అడ్వైజర్ ఈపూరి రాములు నూతనంగా అమలులోకి వచ్చిన భారత న్యాయ నియమావళి, భారత సాక్ష్య నిబంధన , భారత న్యాయపరమైన భద్రతా నిబంధన గురించి వివరించారు. కొత్త చట్టాలలో వచ్చిన మార్పులను అధికారులకు వివరించడంతో పాటు కేసుల దర్యాప్తును నూతన చట్టాల ప్రకారం మరింత వేగవంతం చేసే మార్గదర్శకాలను అందిం చడం, అరెస్ట్ ప్రొసీజర్స్, లాండ్ డిస్పుట్, కేసులలో ఆడియో, వీడియొ రికార్డింగ్ మరియు సామాజిక అసౌకర్యానికి కారణమయ్యే నేరాలపై చర్యలు తీసుకునే విధానం గురించి వివరించడం. ఈ చట్టాల ప్రకారం పోలీసుల బాధ్యతలు, దర్యాప్తులో మార్పులు, న్యాయ పరమైన చర్యలు ఎలా ఉండాలనే అంశాలపై స్పష్టత ఇచ్చారు. డిజిటల్ నేరాలు, మహిళల భద్రత, పిల్లల రక్షణ, సైబర్ నేరాలపై కొత్త చట్టాలు ఎలా సహాయ పడతాయో వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న లీగల్ అడ్వైజర్ ఈపూరి రాములు జిల్లా ఎస్పీ శాలు వాతో సన్మానించి, జ్ఞాపికను అందించారు. కార్యక్రమాములో అదనపూ ఎస్పీ రాములు, డిఎస్పి వెంకటేశ్వర్లు, డిఎస్పి రమణ రెడ్డి, డిఎస్పీ గిరిబాబు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్, జడ్చర్ల ఇన్స్పెక్టర్ ఆది రెడ్డి, జడ్చర్ల రూరల్ సిఐ నాగార్జున గౌడ్, విమెన్ పిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రిలే దీక్షలు ప్రారంభం

నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మండలకేంద్రంలో శనివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దుంపాయికుంటలో గుడిసెలు వేసు కున్న లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) మాజీ జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. మరచింత మండల కేంద్రంలో జరుగుతున్నా దీక్షలను సీపీఐ(ఎం)మాజీ జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ప్రారంభించారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బి వెంకటేష్ అధ్యక్షతన. జరిగింది ఈ సందర్భంగా జబ్బార్. మండలకార్యదర్శి జీఎస్ గోపి. జిల్లా కమిటీ సభ్యులు ఆర్ఎస్ రమేష్, ఎస్ అజయ్ అజయ్ లు ప్రసంగిస్తూ ..1997లొ అప్పటి మాజీ ఎమ్మెల్యే దయాకర్ రెడ్డి ఉన్నప్పుడు 300.మంది పేద లకు పట్టాలిచ్చి 27ఏండ్లు అవుతున్న పొజిషన్ చూపెట్టక పోవడం సిగ్గుచేటన్నారు. గత రెండున్నర సంవత్సరాల నుండి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దుంపాయికుంట లో గుడిసెలు వేసుకొని పోరాటం చేస్తూన్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి విన్నవించిన,ప్రస్తుత ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కి ఎన్నో సార్లు సమస్యను విన్న వించిన పేడ చెవిన పెడుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే , కలెక్టర్ ఎమ్మార్వో ల నిర్లక్ష్యం తో విసుగు చెంది.



ప్రత్యక్ష పోరాటం లో భాగంగా 8.9.తేదీలలో రిలే దీక్షలు ,10.న. తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కి పిలుపు నీచ్చామని తెలిపారు.వెంటనే కొత్త పట్టాలు ఇచ్చి, పొజిషన్ చూపించి, అక్కడే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిఇవ్వాలని డీమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎస్. అనంతమ్మ, తిరుమల, శ్రీను. మంజుల,.సులోచనమ్మ., మహిముదా., వసంత ,అంజి. పెంటన్న, మాసన్నా, ఎస్సీ అరుణ్. ఎస్ విజయ్, ఎస్ ఈ శ్యామ్ సుందర్, పాల్గొన్నారు.

కొప్పునూరులో పలు అభివృద్ధి పనులకు మంత్రి జూపల్లి శంకుస్థాపనలు

నవతెలంగాణ- వీపనగండ్ల

చిన్నంబాయి మండల పరిధిలోని కొప్పు నూరు గ్రామంలో శుక్రవారం రాత్రి పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు భూమి పూజ శంకుస్థాపనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుంచి సీసీ రోడ్లు కోసం 50 లక్షల రూపాయలు, బిసి వడ్డెర కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం కోసం ఐదు లక్షలు గోపి గోపాలకృష్ణ హ మాలి భవన నిర్మాణం కోసం ఐదు లక్షలు అభివృద్ధి పనులకు భూమి పూజ శంకుస్థాపనలు చేశారు. ఎస్సీ కాలనీలో మాల గే రి లో ఉన్న పోచమ్మ గుడిని సందర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ఉపసర్పంచ్ తలారి ఈశ్వరమ్మ సంజీవుల కుమారుడు వెన్నుముక ఆపరేషన్ కోసం రెండు లక్షల 50 రూపాయల విలువ సీనీ మంజూరు చేసి



తీసుకొని విశ్రాంతి తీసుకుంటున్న సందీప్ ను ఇంటి దగ్గరికి వెళ్లి పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, మాజీ సర్పంచ్ బీచ్ పల్లి యాదవ్, నాయకులు వడ్డేమాన్ బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

10న మహాధర్నాను విజయవంతం చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జబ్బర్



నవతెలంగాణ - పాన్‌గల్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరసనగా రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం గిరిజన సంఘం సీఐటీయూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 10 న చలో హైదరాబాద్‌లో ఇందిరా పార్క్ వద్ద చేపట్టే ధర్నా నిర్వహించడం జరుగుతుందని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జబ్బర్ అన్నారు.మండల కేంద్రంలో ప్రజాసంఘాల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎండి జబ్బర్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ అంబానీ ఆదానీలకు అనుకూలంగా పేద ప్రజల కూలీలకు కార్మికులకు రైతంగానికి వ్యతిరేకంగా బడ్జెట్ కేటాయింపులు కేటాయించారని పడ్డారు. బడ్జెట్ కు వ్యతిరేకంగా నిర్వహించే పదో తేదీన చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర నిర్వహించే ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని కార్మికుల రైతులు, ప్రజలు వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్యనాయక్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు భగత్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు భీమయ్య, సత్యం రైతు సంఘం నాయకులు జమ్ములయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు వెంకటయ్య, డివైఎఫ్ఐ నాయకులు కృష్ణ పాల్గొన్నారు

నేడు ఉచిత గురుకులమాదిరి పరీక్ష

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ కోచింగ్ సెంటర్ నందు నాలుగు తరగతి చదువుతూ 5వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఆదివారం కోచింగ్ సెంటర్ నందు విద్యార్థులకు సన్నద్ధం చేశామన్నారు.సామర్థ్యాన్ని తెలుసుకునేలా చేయడం కోసం ఓఎంఆర్ షీట్ బిల్డింగ్ ఎలా చేయాలో, తెలుపుటకై లిటిల్ ఫ్లవర్ కోచింగ్ సెంటర్ నందు ఆదివారం ఉదయం 10 గంటలనుంచి 12 గంటల వరకు ఉచిత మాదిరి పరీక్ష నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్లు మీర్జా అన్వర్ బేగ్, అక్తర్ బేగ్ తెలిపారు.ఇటి అవకాశాన్ని విద్యార్థుల ఉపయోగించుకోవాలని కోరారు.

అపరిశుభ్రంగా ఇందిరాపార్క్

నవతెలంగాణ వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా కేంద్రంలోని ఇందిరా పార్క్ అపరిశుభ్రంగా తయారైందని దీనిని పరిశుభ్రంగా ఉంచాలని అంతర్జాతీయ మానవ హక్కుల స్టేట్ సెక్రటరీ జిటి శ్యామ్ అన్నారు. ఈ పార్కులు అనేకమంది ప్రజలు చేదతీరు తుంటారని ఈ పార్కు లోపల చెత్త చెదారం ఉండటం జరుగుతుందని పార్కు లోపల డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాలని పార్కు లోపల ఉన్నటువంటి చెత్తను ప్రతిరోజు తొలగించాలని ఆయన అన్నారు.

పరమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు సిద్ధం

నవతెలంగాణ ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలో సంస్థానా దిశల కాలం నుండి వస్తున్న శ్రీ పరమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు త్వరలో జరగనున్నాయి. అందుకు సంబంధించి జాతర మైదానంలో శ్రీ పరమేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులు బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రజలకు భక్తులకు ఇబ్బంది కలగకుండా జాతర మైదానంలో పిచ్చి చెట్లను, చదును చేస్తున్నారు. అదే విధంగా చెరువులో గల పరమేశ్వర స్వామి దేవాలయానికి చుట్టుపక్కల నాచు ఏర్పడడంతో శుభ్రం చేసే ప్రక్రియ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెంకట నరసింహారావు, ప్రధాన కార్యదర్శి సాయి వెంకట రాఘవ, విష్ణువర్ధన్ రెడ్డి, వడ్డేమన్యం, దామోదర్, ఆలయ పూజారి పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

- మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసాచారి

నవతెలంగాణ- పెబ్బేరు



పెబ్బేర్ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలను అడిషనల్ డైరెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కళాశాలలో జరుగుతున్న ప్రాక్టికల్స్ ను పరిశీలించారు. జాతీయ స్థాయిలో క్రికెట్ లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థు లను అభినందించారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిరోజు వేకువఝామునే లేచి కఠినమయిన సబెక్ట్ లను సాధన చేయాలని ఉపాధ్యా యులు ఇచ్చిన ముఖ్యమైన ప్రశ్నలను సాధన చేయాలని సూచించారు. పదో తరగతి,ఇంటర్ లో 100శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.ప్రిన్సిపాల్ స్టాఫ్ పిల్లల అభివృద్ధికి బాటలు వేయాలని..మోడల్ స్కూల్ ఎన్ రోల్ మెంట్ ను పెంచడానికి కృషి చేయాలని సూచించారు.ఇంగ్లీష్ ల్యాబ్ ను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి డైరెక్టర్ దుర్గాప్రసాద్ ,ఎ.ఎ.ఎమ్ ఓ రవికుమార్ ,యం.ఈ.ఓ జయరాములు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా.తూర్పింటి.నరేశ్ కుమార్ పాల్గొన్నారు.

విరమణ ఉద్యోగి దంపతులకు ఎమ్మెల్యే సన్మానం

నవతెలంగాణ- వనపర్తి రూరల్



గోపాల్పేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యా యుడుగా విధులు నిర్వహి స్తున్న రమాకాంత్ పదవి విరమణ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని ప్రధా నోపాధ్యాయుడు దంపతులను ఆయన శాలువతో సత్కరి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ ఉంటుందని, వారు చేసే ప్రజాసేవకు మాత్రం విరమణ ఉండదని ఇప్పటినుంచి శేష జీవితం మొత్తం ప్రజాసేవకు అంకితం చేయవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, వైద్యులు భూపేష్, మండల నాయకులు సత్య శీలా ,రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

రోడ్డు విస్తరణ పనుల్లో అన్యాయం జరిగిందంటూ కలెక్టరుకు ఫిర్యాదు

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలో వనపర్తి వెళ్ల రోడ్డు విస్తరణ పనుల్లో తమకు అన్యాయం జరిగిందంటూ కొందరు పట్టణవాసులు శనివారం జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. రోడ్డుకు ఇరువైపులా 40 ఫీట్ల మేర డ్రైనేజీ, రోడ్డు నిర్మాణం చేపట్టాలని గత పాలకులు, మున్సిపల్ అధికారులు చెప్పారని తమ ఇళ్లను తొలగించుకుంటే ఒక్కో చోట ఒక్కోలా నిర్మాణం చేపట్టారని పట్టణ వాసులు తెలిపారు. అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై, కమీషన్లకు కక్కుర్తిపడి ఇష్టానుసారంగా లెక్కా, పక్కా లేకుండా రోడ్డు, డ్రైనేజీలు నిర్మిస్తున్నారని పలువురు ఆరోపించారు. ఒక చోట 40 ఫీట్లు మరోచోట 37 ఫీట్లు, హైస్కూల్ రోడ్డు దాటిన తర్వాత 35 ఫీట్లలోనే డ్రైనేజీ నిర్మాణం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. 40 ఫీట్లలో 5 ఫీట్ల సెట్ బ్యాక్ కూడా వదలలేదని, ఇరువైపులా 40 ఫీట్లకు తగ్గకుండా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. వెంటనే కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వారు ఫిర్యాదు లో పేర్కొన్నట్లు తెలిపారు.

చాకలి లింగన్నకి ఘన నివాళులు..

- హాజరైన సీపీఐ(ఎం),ఇతర పార్టీల నాయకులు

నవతెలంగాణ - మదనాపురం



మందనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం సీనియర్ మేటి చాకలి లింగన్న శనివారం మృతి చెందారు. మాజీ జెడ్పీటీసీ సభ్యులు కృష్ణయ్య యాదవ్, మండలంలోని సీపీఐ(ఎం) నాయకులు, ఇతర పార్టీల నాయకులు లింగన్న భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల కూలీల హక్కుల కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లింగన్న చేసిన ఉద్యమం మరువలేనిదన్నారు. గ్రామానికి చెందిన కావలి అశోక్ కుమార్ మిత్ర బృందం సభ్యులు లింగన్న కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చారు. పరామర్శించిన వారిలో సిపిఐఎం మండల కార్యదర్శి వెంకట్రాములు, నాయకులు కోటకొండ చెన్నయ్య, చిరంజీవి,వెంకటేష్, మన్యం,మనీవర్ధన్, రాజు, గ్రామ బిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి నాయకులు ఉన్నారు.

కెనాల్ పనులు ఏడాదిలో పూర్తిచేసి సాగునీరందిస్తాం

- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ- వీపనగండ్ల

సింగోటం గోపాల్దిన్నె రిజర్వాయర్ లింకు కెనాల్ పనులను ఏడాదిలో పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందిస్తామని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. చిన్నంబాయి మండల పరిధిలో గూడెం నుండి చిన్నంబాయికి బీటీ రోడ్డు ,కాశిరెడ్డి వాగు బ్రిడ్జి నిర్మాణ పనులు 2 కోట్ల 80 లక్షలు పనులకు మంత్రి శుక్రవారం రాత్రి శంకుస్థాపన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ. తన హయాంలో సింగోటం గోపాల్‌దిన్నె రిజర్వాయర్ లింకు కెనాల్ పనులను శంకుస్థాపన చేపట్టడం జరిగిందని, గత గత పాలకులు పనులను పూర్తి చేయలేకపోయారని, ఈ సంవత్సరం పనులు పూర్తి చేయించి వచ్చే ఏడాది చిన్నంబాయి మండల చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను ఎన్ని ఇబ్బందులు అయినా ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఏడాది పూర్తయిన ఇంకా నాలుగు సంవత్సరాలు ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత రైతుల పంటలు ఎండి పోతున్నాయని పక్క రాష్ట్రం కర్ణాటక ప్రభుత్వం తో మాట్లాడి జూరాలకు 5 టీఎంసీలు నీరు విడుదల చేయాలని అక్కడి ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి నీటిపారుదల శాఖ మంత్రులకు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ప్రతిపక్ష పార్టీల



వాళ్ల కొంతమంది సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకోవడం జరుగుతుందని, వారు ఎన్ని జిమ్మిక్కులు చేసిన అసెంబ్లీ ఎంపీ ఎన్నికల్లో పూర్తిగా ఓటమి పాలయ్యారని రానున్న స్థానిక సంస్థలు, ఎన్నికల్లో పరాభం ఎదుర్కోవాల్సి వస్తుందని జోష్యం చెప్పారు. జటప్రోలు లో 150 కోట్లతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా, అన్ని వసతులతో, అంగులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మించడం జరుగుతుందన్నారు. తను స్వయంగా అధికారులతో నాయకులతో కలిసి గ్రామాలలో ఇంటింటికి తిరిగి అర్హులైన పేద వారికి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మొదటి విడతలో మంజూరు కావడం జరిగిందన్నారు.ఇలాంటి పైరవీకారులకు పేదలు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కొల్లాపూర్ నియోజక అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, మాజీ సర్పంచులు బీచుపల్లి యాదవ్, రంజిత్ కుమార్, సురేందర్ సింగ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు శేఖర్ యాదవ్, కాంగ్రెస్ మండల నాయకులు కొత్త కళ్యాణ్ రామ్, నాయకులు వడ్డేమాన్ బిచ్చన్న,గంగారి శ్రీనివాసులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు



బడ్జెట్లో అన్ని రంగాలకు అన్యాయమే

- ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను పునః సమీక్షించాలి
- తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు



నవతెలంగాణ- వనపర్తి

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో అన్ని రంగాలను విస్మరించి, అన్యాయం చేసిందని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు అన్నారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా కమిటీ సమావేశము మేకల ఆంజనేయులు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు.తెలంగాణకు ద్రోహం- బడా బాబులకు బుజ్యం- కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ ప్రజాసంఘాల మహాధర్నా హైదరాబాదు ఇందిరా పార్కు లో ఫిబ్రవరి 10న జరుగుతుందని ఈ మహాధర్నాకు పెద్ద ఎత్తున కార్మికులు రైతులు ,వ్యవసాయ కార్మికులు, విద్యా ర్థులు, యువకులు, మహిళలు ఇతర ప్రజానీకం పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్ నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు, బడా బాబులకు అనుకూలంగా ఉందని ఈ బడ్జెట్ ప్రజలకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. పేదలు పనిచేసే ఉపాధి హామీకి రెండు లక్షల కోట్లు కేటాయించాలని అనేక ఉద్యమాలు నిర్మించిన ,మున్సిపల్ పట్టణాలకు విస్తరించాలని పోరాడిన, 200 రోజులు పని కల్పించాలని కూలి పెంచాలని ఉద్యమిస్తుంటే బడ్జెట్లో 3000 కోట్లు కోతపెట్టారని అన్నారు. రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేసే ఎం ఎస్ పి చట్టం తెచ్చేది లేదని అందుకు అవసరమైన నిధులు కేటాయించబోమని ఫిబ్రవరి 1న పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో స్పష్టం చేశారు. రైతన్నలను మార్కెట్ శక్తులకు దోపిడీకి వదిలేసిందన్నారు. ఎరువుల సబ్సిడీలో 11 వేల కోట్ల రూపాయలు కోతబెట్టిందన్నారు. వ్యవసాయ రంగానికి 10,000 కోట్ల రూపాయలు కోత పెట్టిందన్నారు. భారతీయ భీమా రంగంలో 100శాతం ఎఫ్డిఐ ప్రకటించి విదేశీ కార్పొరేట్ల చేతుల్లోకి పెట్టేందుకు సిద్ధమైందన్నారు. దేశ ప్రజల పొదుపుని స్వాహా చేసేందుకు విదేశీ కంపెనీలకు అప్పగించడం దేశభక్తి కాదన్నారు. విదేశీ భక్తి, విద్యుత్తు రంగాన్ని కూడా ప్రైవేటీకరించాలని ప్రతిపాదించారన్నారు. ఈ చర్యలు దేశ అభివృద్ధికి ఆటంకమే కాకుండా సాధారణ ప్రజల జీవితాల మీద మోయలేని భారంగా తయారవుతాయన్నారు. కార్మికుల కనీస వేతనాల పెంపుదలకు, ఇతర శ్రామిక ప్రజల ఆదాయాల మెరుగుదలకు ఈ బడ్జెట్ లో ఎలాంటి ప్రతిపాదనలు లేవన్నారు. యాజమాన్యాల కోసం తెచ్చిన లేబర్ కోడ్స్ ను అమలు జరపాలని, సరళీకృత విధానాల అమలు మరింత వేగవంతం చేయాలని బడ్జెట్లో ప్రతిపాదించారు. 12 గంటల పని విధానం పై ఇటీవల కార్పొరేట్లు పదేపదే మాట్లాడు తున్నారన్నారు. విద్యుత్తు ఇతర కీలక రంగాలను ప్రైవేటు పరం చేసేందుకు సంస్కరణను పాటించే రాష్ట్రాలకు కేంద్రం నుండి అదనంగా నిధులు ఇస్తామని బడ్జెట్ ప్రసంగంలో ప్రకటిం చారన్నారు. ఈ బడ్జెట్ కు వ్యతిరేకంగా జరుగుతున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజల ందరూ కదిలి రావాలని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. రాజు, ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. లక్ష్మి, ఐద్వా జిల్లా అధ్యక్షులు సాయి లీల, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు ఉమా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. రాజు,తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం. పరమేశ్వర చారి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జి. మహేష్, కేవీపీఎస్ నాయకులు ఎల్. బిసన్న తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల దరఖాస్తు డిజిటలైజేషన్ చేయాలి

- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్



నవ తెలంగాణ-వనపర్తి

ప్రజా పాలన, గ్రామ సభల్లో రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను డిజిటలై జేషన్ చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శని వారం కలెక్టరేట్లోనే కాన్ఫరెన్స్ హాల్ నుండి కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన దరఖా స్తులపై అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తో కలిసి ఎంపీడీవోలు, తహ సీల్దారులతో వెబెక్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందరఌంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అతి త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీడీవోలు, మునిసిపల్ సిబ్బంది బిజీగా ఉన్నందున ప్రజా పాలన, గ్రామసభల సమయంలో వచ్చిన రేషన్ కార్డులకు సంబంధించిన దం ఖాస్తులను తహసిల్దార్లకు సమర్పిం చవలసిందిగా ఆదేశించారు.తహసిల్దార్లు ఈ దరఖాస్తులను తమ అందు బాటులోకి తీసుకొని ఫిబ్రవరి 12వ తేదీ లోపు డేటా ఎంట్రీ చేసి డిజిటలైజేషన్ చేయించాలని ఆదేశి ంచారు.దరఖాస్తులను డేటా ఎంట్రీ చేసేటప్పుడు జాగ్రత్తగా చేయాలన్నారు. బయటకు వెళ్లకూడదని నిర్దేశి ంచారు. సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, ఎంపీడీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

అల్పాహారం అందజేత

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరాల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో అల్పాహారం ను కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చక్ర వెంకటేష్ వెంకటరాజయ్య గ్రామ నాయకులు రమేష్ గౌడ్ అఖిల్ రాముడు పాఠశాలలో విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజవర్ధన్ చారి ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, బక్కన్న బక్కన్న తదితరులు పాల్గొన్నారు



క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే





నవతెలంగాణ వనపర్తి రూరల్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, యువత ఉన్నత చదువులతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణం 22వ వార్డు బాలాజీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ క్రీడా ప్రాంగణాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఇంత పెద్ద బాక్స్ క్రికెట్ ప్రాంగణాన్ని ఏర్పాటుచేసి క్రీడా శిక్షణను ఇస్తున్న యువకులు చంద్రకాంత్, సాయికాంత్ భాను ప్రకాష్, గిరీష్ లను ఎమ్మెల్యే అభినందించారు. ఆసక్తిగల క్రికెట్ క్రీడాకారులు ఈ క్రీడా ప్రాంగణాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. క్రీడల వలన జాతీయ అంతర్జాతీయ స్థాయిలోను గుర్తింపు పొందవచ్చునని దాంతో జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, సొంత గ్రామానికి పేరు ప్రఖ్యాతలు చేకూరుతాయని ఎమ్మెల్యే అన్నారు. యువకులు ఉన్నత ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూనే ఇలాంటి స్వయం ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల భవిష్యత్తు బాగుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ద్వితీయ సంవత్సరం ఇంటర్ ప్రాక్టికల్స్‌కు 39 విద్యార్థులు గైహాజరు



నవతెలంగాణ -వనపర్తిరూరల్

వనపర్తి జిల్లా వ్యాప్తంగా రెండో విడత ఇంటర్ ద్వితీయ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు శనివారం ప్రారంభం అయ్యాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు.21 కళాశాలలో నిర్వహించబడుతున్న ప్రాక్టికల్ పరీక్షల తెనులను ఆయన పరిశీలించారు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల బుద్దారం, రావుస్ జూనియర్ కళాశాల, జాగృతి జూనియర్ కళాశాల, త్రివేణి జూనియర్ కళాశాలలను ఆయన సందర్శించి పరీక్షల రికార్డులను, మార్కుల నమోదును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటర్ బోర్డు షెడ్యూల్ ప్రకారం పరీక్షలలో ఎటువంటి లోటు పాట లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రిన్సిపల్ లు ప్రణాళిక బద్ధంగా పరీక్షలు నిర్వహిం చాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని శనివారం జరిగినటువంటి పరీక్షలకు మొత్తం 66 విద్యార్థులకు గాను 640 విద్యార్థులు హాజరయ్యారని 26 విద్యార్థులు గై హాజరు అయ్యారని మధ్యాహ్నం జరిగినటువంటి పరీక్షలలో 53 విద్యార్థులకుగాను 490 విద్యార్థులు హాజరయ్యారని 13 మంది విద్యార్థులు గైహాజర య్యారని మొత్తం 1169 మందికి గాను 1130 మంది హాజరయ్యారని 39 మంది విద్యార్థులు గైహాజరయ్యారని ఆయన తెలిపారు.

మండల అధ్యక్షుడికి ఘన సన్మానం

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలో శనివారం ఇటీవల బిసి పొలిటికల్ చేసి ఆత్మకూరు మండల అధ్యక్షుడుగా ఎన్నికైన టి. సురేందర్ ను ఆరెపల్లి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సురేందర్ గ్రామంలో గుడికి బడికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కోటేశ్వర్, మాజీ ఉప సర్పంచ్ తిరుపతయ్య, నాగన్న, నాగరాజు ,గోవింద్ గౌడ్, నరేందర్ ,రామచంద్రయ్య, లోకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వంలో పడకేసిన పారిశుద్ధ పనులు

నవతెలంగాణ వనపర్తి రూరల్



టిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిల్ బృందం వనపర్తి పట్టణంలోని పలు ప్రాంతాలను శనివారం సందర్శి ంచారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ గట్టు యాదవ్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ.టిఆర్ఎస్ పాలన అనంతరం అధికారం చేపట్టినటువంటి కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలో పరిశుభ్రత లోపించి అస్తవ్యస్తగా తయారైందని వారన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి మున్సిపల్ కౌన్సిల్ పదవి కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్ధం పడకేసిందని వారన్నారు కోటి 30 లక్షల రూపాయలతో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసిన ఉపయోగించుకోకుండా చెత్తను రోడ్డుపక్కల వేయడం వల్ల దుర్గంధం వస్తు ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వారన్నారు. పానగల్ రోడ్డులో రోడ్డు విస్తరణ చేపట్టకపోవడం వల్ల తరచూ ప్రమాదాల జరుగుతున్నాయని, రోడ్లకు ఇరువైపులా ట్రాన్స్ఫార్మర్ల వల్ల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, బండారు కృష్ణ, పెండెం నాగన్న యాదవ్, కంచె రవి, ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్ రహీం, ఇమ్రాన్, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, డేనియల్, సూర్యవంశం గిరి, హేమంత్, మంద రాము, తోట శ్రీను ఉన్నారు.

రవికుమార్, భాస్కర్లను విధులనుంచి తొలగించాలి

- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి సురేష్

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న పారిశుధ్య సెక్యూరిటీ మహిళ కార్మికులను లైంగికంగా శారీరకంగా మానసికంగా వేధింపులకు గురి చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు రవికుమార్, భాస్కర్లను వెంటనే విధుల నుండి తొలగించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులపై వేధింపులు ఆపాలని, దొంగతనాల అసత్య ఆరోపణలను ఖండిస్తూ వనపర్తి ప్రభుత్వం మెడికల్ కళాశాల కార్మికులు శనివారం నిరసనకు దిగారు. ఈసందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో ఉద్యోగ భద్రతకు నోచుకోక పుట్టెడు బాధలతో పనిచేస్తున్న పారిశుధ్య సెక్యూరిటీ కార్మికుల పట్ల పనికట్టుకొని కావాలని వక్రబుద్ధితో కార్మికులను వేధింపులకు గురిచేయడం బాధాకరమని అన్నారు. రవికుమార్, భాస్కర్ అనే కాంట్రాక్ట్ ఉద్యోగులు మహిళా కార్మికుల పట్ల అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తిస్తు ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి.శ్రీహరి, కార్మికులు వరుణ్ బక్కయ్య, షేకిల్ మద్దిలేటి మధు ఫారుక్ శ్రీరామ్ రాజశేఖర్ సాయిరాం, మన్నెమ్మ సుజాత, సహీబాద్ బేగం,రాజేశ్వరి, శ్వేత, పుష్ప, రమ్య, రేణుక, చెన్నమ్మ శోభ, లక్ష్మి, శోభ తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
ఆదివారం | ఫిబ్రవరి 09, 2025 | www.navatelangana.com

ఏరియా ఆస్పత్రిలో మెగా సర్జికల్ క్యాంప్



నవతెలంగాణ-అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతంలో అధికంగా గ్రామీణ ప్రాంతాలు పేద ప్రజలు నివాసం ఉంటున్నారు. వారి ఆర్థిక పరిస్థితులు గమనించి ఏరియా ఆస్పత్రిలో ఉచితంగా అన్ని సర్జరీలు చేయడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో మెగా సర్జికల్ క్యాంపు ఎమ్మెల్యే ప్రారంభించారు. నల్లమల్ల ప్రాంతంలో పేద, తరగతి ప్రజలు వైద్య పరంగా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఆస్పత్రిలో రెండవసారి మెగా సర్జికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు. అచ్చంపేటలో సాధ్యంగాన్ని ఆపరేషన్లను హైదరాబాదులోని గాంధీ ఆస్పత్రి, నిమ్స్ ఆస్పత్రిలో ఉచితంగా చేయించేందుకు కృషి చేస్తామన్నారు. పేదలకు వైద్యం అందించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజీవ్ రోగ్యశ్రీకి నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. సర్జికల్ క్యాంపును జిల్లా వైద్యాధిక శాఖ అధికారి స్వరాజ్యలక్ష్మి పర్యవేక్షించారు. సర్జికల్ క్యాంప్ నిర్వహిస్తున్న వైద్య బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎం హెచ్ఓ, తారా సింగ్, ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ ప్రభు, డాక్టర్ రామకృష్ణ, ఆర్ఎంఓ డాక్టర్ ప్రదీప్, డాక్టర్ మహేష్, డాక్టర్ తేజస్విని, పారామెడికల్ సిబ్బంది, స్టాఫ్ నర్స్, అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

- ప్రధానోపాధ్యాయులు కె.సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ - తెలకపల్లి

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థి ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని అత్యుత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఉత్తమంగా బోధించిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. విద్యార్థి జిల్లా కలెక్టర్‌గా ఎం.అంజలి, జాయింట్ కలెక్టర్‌గా జి.పౌర్ణమి, అడిషనల్ కలెక్టర్‌గా పి.మల్లేశ్వరి, డీఈవోగా వి.నిహారిక, డిప్యూటీ డిఈఓగా పి.చింటూ, ఎంఈఓగా ఏ.పల్లవి, పాఠశాల విద్యార్థి ప్రధానోపాధ్యాయులుగా కె.సంధ్య, ఎడ్యుకేషన్ సెక్రటరీగా వై.శివాని, డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్‌గా ఎం.అక్షయ, రీజనల్ జాయింట్ డైరెక్టర్‌గా పి.అక్షర, విద్యార్థి ఉపాధ్యాయులు బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, ఉపాధ్యాయులు విద్యార్థి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

యువత మార్గదర్శనం కావాలి

- డిగ్రీ ప్రిన్సిపాల్ పరంగి రవి



నవతెలంగాణ - బల్మూరు

యువత సమాజానికి సృజనాత్మకతతో మార్గదర్శనం కావాలని ఎస్‌యూఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పరిగి రవి విద్యార్థులకు సూచించారు. శనివారం మండల పరిధిలోని శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొండనాగులలో ఏర్పాటు చేసిన యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం, కళాశాల విద్యాశాఖ ఆదేశానుసారం కళాశాలలో ఈ కార్యక్రమం నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలను పెంపొందించుకోవాలన్నారు. మంచి ఆలోచనలు నూతన ఆవిష్కరణలకు తోడ్పడుతాయని, అలాగే వ్యాపార దృక్పథం ఉన్న ఆలోచనలు మనకు ఆదాయ మార్గాన్ని చూపుతాయని అభిప్రాయపడ్డారు. మంచి ఆలోచనలను అలవర్చుకున్నట్లయితే సమాజంలో వనరులు సమకూరుతాయని చెప్పారు. ఈ యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్‌తో ఎక్కువ మంది భాగస్వాములు కావాలని సూచించారు. వైఎఫ్ఎస్ఐ కో-ఆర్డినేటర్ ముంతాజ్ బేగం, వైఎఫ్ ఎస్ఐ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ గురించి, (ఐడియా) ఆలోచనల గురించి వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ డూప్సింగ్, బి.జాన్ బాబు, డాక్టర్ ఈశ్వర్ లాల్, డాక్టర్ బాలరాజు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐఐటీ ఫౌండేషన్ ఆన్‌లైన్ పరీక్షలు



నవతెలంగాణ -అచ్చంపేట

పట్టణంలోని ఎంఎస్ఎన్ ఎక్స్ గ్రామర్ హై స్కూల్‌లో విద్యార్థులకు శనివారం ఐఐటీ ఫౌండేషన్ ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించారు. పాఠశాల చైర్మన్ సీఎం. రెడ్డి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో ఆరో తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ప్రవేశపెట్టిన ఐఐటీ ఫౌండేషన్ ఆన్‌లైన్ పరీక్షలు అత్యధిక అధునాతన సాంకేతిక గల ల్యాప్ టాప్‌ల ద్వారా నిర్వహించినట్లు తెలిపారు. విద్యా రంగంలో నూతన ఆధునిక విధానాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ పరీక్షలను స్వీకటోపి ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు నరేష్, సంతోష్‌లు పర్యవేక్షణ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటయ్య, మన్సూర్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

నంది కోటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీపీ

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని కల్వకోల్ గ్రామంలో పురాతన కాలం నాటి నంది కోటేశ్వర స్వామిని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయనను ఆలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు. కల్వకుల్ నుంచి కోడ్రావుపల్లి, చెన్నపురావుపల్లి గ్రామాల మధ్య ఉన్న రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి పురాతన దేవాలయం మన మండలం ఉండడం చాలా సంతోషమన్నారు. వచ్చేనెల పౌర్ణమి రోజు ఈ దేవాలయంలో నంది ఉత్సవాలు జరుగుతాయని, ఈ ఉత్సవాలకు మండలంలోని చాలామంది భక్తులు వస్తారని దేవాలయానికి రహదారి కల్పించాలని గ్రామస్తులు కోరగా త్వరలో రోడ్డు పనులు ప్రారంభిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ రాములు, గంట్రావు పల్లి మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మధు, సురగొని శివ, నూనె క్రాంతి కుమార్, సాయి, రమేష్, కద్దల రాంబాబు, యాత్తం రాముడు, పూజారి కుమయ్య, ఏకాంబార్ గౌడ్, కురుమయ్య, రామకృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సంఘాల మహాధర్నను జయప్రదం చేయాలి

- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్. దేశ్యా నాయక్



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతలమండలం రాయిచెడ్ గ్రామంలో శనివారం సీపీఐ(ఎం) శాఖా సమావేశానికి సీనియర్ కామ్రేడ్ గొడుగు చంద్రయ్య అధ్యక్షత నిర్వహించారు. ఈ శాఖా సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ్యా నాయక్ హాజరై మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ తెలంగాణా ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే ఫిబ్రవరి 10న ఇందిరా పార్క్, హైద్రాబాద్ లో ప్రజాసంఘాల మహా ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బడ్జెట్‌లో తెలంగాణా రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు యస్.మల్లేష్, మండల కార్యదర్శి చింతల. నాగరాజు, సీనియర్ నేత శివకుమార్, గ్రామ శాఖా కార్యదర్శి గొడుగు వెంకటయ్య, నాగయ్య గౌడ్, సభ్యులు తిరుపతయ్య, లక్ష్మయ్య, శ్రీనయ్య, రామకృష్ణ, రమేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

- ఎక్సైజ్, పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- పెద్దకొత్తపల్లి మండలానికి రూ.3.73,10 కోట్లు మంజూరు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ఆర్థిక అవరోధాలు ఉన్నా ప్రతి ఇంటా సౌభాగ్యాన్ని నింపాలనే మహాసంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పని చేస్తుందని, పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలో రోడ్డు నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి మండలంలోని 24 గ్రామాలకు సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, బీటీ రోడ్ల నిర్మాణం కోసం, 102 పనులకు రూ.3 కోట్ల 73 లక్షల10వేలు మంజూరు అయ్యాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభయ హస్తం హామీలన్నీ తూ.చ తప్పకుండా అమలు చేస్తున్నామన్నారు. సీయం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ.500 కే గ్యాస్ సిలిండర్, ప్రతీ పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రూ.2 లక్షల లోపు రైతురుణాల మాఫీ, రైతు భరోసా, సన్నాలకు క్వింటాలుకు రూ.500 బోనస్, రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యం పరిమితి పెంపు, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. కేసీఆర్ పాలనలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల అప్పు చేసిందని, నెలకు రూ.6500 వడ్డీ



కడుతున్నామన్నారు. ఇంత అప్పుల భారం ఉన్న దశల వారీగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని, ప్రజలు దీన్ని అర్థం చేసుకోవాలని కోరారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒకరు ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ యువ నాయకులు దండు నరసింహ, సింగిల్ విండో చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, వైస్ చైర్మన్ మెరుగు రాజు, కాంగ్రెస్ సీనియర్ గోపాల్ రావు, మాజీ ఎంపీటీసీ శశికళ శివశంకర్, వెంకటయ్య, వెంకటస్వామి, సాతాపూర్ గ్రామ యువ నాయకులు శివ, రాజేశ్వరరావు, మేకల చంద్రయ్య తదితరులున్నారు.

ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. అభివృద్ధి వైపు పరుగులు : మంత్రి



కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండల కేంద్రం నుంచి నలమల అటవీ ప్రాంతంలో ఉన్న అమరగిరి గ్రామానికి రూ.3 కోట్లతో బీటీ రోడ్ నిర్మాణానికి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని గ్రామాలకు రోడ్ సౌకర్యం కల్పించాలానే ఉద్దేశంతో బీటీ రోడ్ నిర్మాణాలను చేపడుతున్నామని, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమంతో పాటు అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.

స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లాలో గ్రామీణ మహిళలకు అవగాహన కల్పించి, మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు ప్రణాళికాబద్ధంతో పనిచేసి స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలో మహిళా సంఘాల బలోపేతానికి పనిచేసే గ్రామస్థాయి కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు, నూతనంగా జిల్లాకు కేటాయించిన సీఆర్పీల ఒకరోజు శిక్షణ తరగతులను జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లాల నుంచి వచ్చి నాగర్‌కర్నూలు జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు నాయకత్వ, పారిశ్రామిక, ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు పడేలా కృషి చేయాల్సిన బాధ్యత, కర్తవ్యంగా భావించి పనిచేయాలని సూచించారు. జిల్లాలో మహిళా సంఘాల ఏర్పాటు, ప్రోత్సాహం బలోపేతం చేయడానికి జిల్లాలోని కేటాయించిన మండలాల్లోని ఆయా గ్రామాలకు వెళ్లి అవగాహన, శిక్షణ కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకు అనేక వ్యాపారాల నిర్వాహణ కోసం స్వయం సహాయక సంఘాలకు రుణాలను అందించి వారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల అభ్యున్నతి సాధించడానికి అనేక రకాల వ్యాపారాలను నిర్వహించేందుకు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు రుణాలను అందిస్తుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌తో పాటు, స్వయం సహాయక సంఘాలకు క్యాంటీన్ ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనేక గ్రామాల్లోని మహిళలకు చాలా అంశాలపై అవగాహన తక్కువగా ఉందన్నారు. స్వయం సహాయక సంఘాలలో మహిళలు జిల్లాలోని ప్రతి గ్రామంలో సభ్యులుగా ఉన్నారని, ఆయా సంఘాలలో మహిళలు సంఘటితమై సామాజిక సమస్యల్ని పరిష్కరించడంలో సీఆర్పీల పాత్ర అత్యంత కీలకమన్నారు. ప్రైవేటు మైక్రో ఆర్థిక సంస్థల రుణం, చక్రవడ్డీ ఉచ్చులో పడకుండా మహిళలను ఆదుకోవడానికి స్త్రీ నిధి, పబ్లిక్ సెక్టార్ బ్యాంకు ద్వారా రుణాలను అందించి ప్రోత్సహించేందుకు గాను పంచ సూత్రాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. గ్రామాల్లో తిరిగి మహిళా సంఘాల పరిశీలనా అంశాలు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులకు రిపోర్ట్ చేయాలన్నారు. ముఖ్యంగా ప్రతి మహిళా సంఘాలు క్రమం తప్పకుండ సమావేశాలు, పొదుపు, అప్పుల మంజూరు, అప్పుల వసూళ్లు, శిక్షణ పొందిన బుక్ కీపర్ చేత సమర్థవంతంగా పుస్తక నిర్వహణ అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.రాష్ట్రంలోని ఖమ్మం, మహబూబ్‌నగర్, వరంగల్ మూడు ఉమ్మడి జిల్లాల నుంచి హాజరైన సీఆర్పీలు తమ అభిప్రాయాలును దేశంలోని వివిధ రాష్ట్రాలలో నిర్వహించిన శిక్షణ సేవలను పంచుకున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని భాష నేర్చుకొని స్వయం సహాయక సంఘాలకు వారి భాషలోనే శిక్షణ అందించడం జరిగిందని కలెక్టర్‌కు వివరించారు. ఈ శిక్షణ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి చిన్న ఓబులేసు, డీఆర్డీఏ అదనపు పీడీ లక్ష్మీనారాయణ, గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమ్రాబాద్ మండల ఎస్ఎఫ్ఐ కమిటి ఎన్నిక



నవతెలంగాణ- అచ్చంపేట

అమ్రాబాద్ మండల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా దేవ సింగ్, కార్యదర్శిగా పరమేష్, ఉపాధ్యక్షురాలుగా తేజ, నవ్య, సహ కార్యదర్శిగా శివ, కమిటీ సభ్యులుగా రాజేష్, ఉదయ్, శృతి, భాను, రాజేశ్వరి, రిషిక, పూజిత, భవాని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి.సయ్యద్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ అహర్నిశలు విద్యార్థుల సమస్యల కోసం విద్యార్థుల పట్ల విద్యార్థులతో కలిసి పనిచేస్తుందన్నారు. పెండింగ్ స్కాలర్షిప్ల, ఫీజు రియంబర్స్‌మెంట్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక సమరశీల పోరాటాలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థుల పక్షాన విద్యార్థుల వెనువెంట ఉండి పనిచేసే సంఘమని వారు చెప్పారు. భవిష్యత్తులో విద్యార్థుల సంరక్షణ కోసం విద్యార్థుల సమస్యల పట్ల అలుపెరగని పోరాటాలు చేయాలని నూతన కమిటీకి సూచించారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ



నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

అర్హులైన వారందరూ కళ్యాణ లక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు వంగ రాజశేఖర్ గౌడ్ అన్నారు. శనివారం అల్లాపూర్ మండలం, చౌటబెట్ల గ్రామ లబ్ధిదారులకు స్థానిక సింగల్ విండో డైరెక్టర్ పసుపుల నర్సింహ, మాజీ జడ్పీటీసీ హనుమంతు నాయక్, మైనారిటీ నాయకులు ఇక్బాల్‌తో కలిసి ఆయన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే పథకాలు మంత్రి సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులున్నారు.

క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేద్దాం

- జిల్లా ఆరోగ్యశాఖ అధికారి స్వరాజ్యలక్ష్మి

నవతెలంగాణ - బల్మూరు

క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రజలందరూ సామూహికంగా కృషి చేద్దామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి స్వరాజ్యలక్ష్మి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన 'నిక్షయ్ శివిర్' కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో వందరోజుల నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని ఈనెల 17 నుంచి మార్చి వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్షయ వ్యాధి సోకే అవకాశం గల ప్రజలను, క్షయ వ్యాధి కొరకు చికిత్స తీసుకుంటున్న కుటుంబ సభ్యులను, గత ఐదేళ్లలో క్షయ వ్యాధి చికిత్స తీసుకున్న వారిని గుర్తించాలన్నారు. మద్యపానం ధూమపానం చేసే వారిని, మధుమేహ వ్యాధిగ్రస్తులను ఈ శిబిరానికి తరలించి వారికి ఆ గ్రామంలోనే ఎక్సరే పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఎక్సరే పరీక్షలో పాజిటివ్ అని తేలిన వారికి కళ్లే పరీక్షలు నిర్వహిస్తారు. క్షయ వ్యాధి అని నిర్ధారించిన వారికి వెంటనే చికిత్స ప్రారంభిస్తారు. క్ష వ్యాధిగ్రస్తులను గుర్తించి వెంటనే చికిత్స ప్రారంభించడం వలన క్షయ వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. డిసెంబర్ 2025 నాటికి నాగర్‌కర్నూల్ జిల్లాను క్షయ రహిత జిల్లాగా చేయడంలో సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం బల్మూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రసవం కోసం వచ్చిన మహిళలను డీఎంహెచ్ఓ పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. సాధారణ కాన్పు ప్రయోజనాలను, ప్రసవించిన తర్వాత శిశువుకు వెంటనే తల్లి పాలు ఇవ్వాల్సిన ఆవశ్యకతను గురించి అవగాహన కలిగించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ తారాసింగ్, డాక్టర్ కల్పన, డాక్టర్ భావన, డిపిఓ రేనయ్య, ఫార్మసిస్ట్ శ్రీనివాసులు, ఎస్‌టీఎఫ్ ఆరిఫ్, పర్యవేక్షణ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ ఎంపిక పరీక్ష

నవతెలంగాణ-బిజినేపల్లి

వట్టెం జవహర్ నవోదయ విద్యాలయలో 2025-26 విద్యా సంవత్సరానికై 9వ తరగతి, 11వ తరగతిలోని పరిమిత ఖాళీల భర్తీకై నిర్వహించిన ప్రవేశ ఎంపిక పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసిందని విద్యాలయ ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ తెలిపారు. 11వ తరగతి ప్రవేశ పరీక్షకు మొత్తం 3,369 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా, అందులో 2,833 మంది హాజరయ్యారు. 536 మంది గైర్హాజరయ్యారు. తొమ్మిదవ తరగతి ప్రవేశ పరీక్షకు మొత్తం 1,647 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా, అందులో 1,328 మంది హాజరయ్యారు.



319 మంది గైర్హాజరయ్యారు. ఈ రెండు ప్రవేశ పరీక్షల నిమిత్తం మొత్తం 20 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడమైనది. 11వ తరగతి ప్రవేశ పరీక్షకు 14 పరీక్ష కేంద్రాలు, తొమ్మిదవ తరగతి ప్రవేశ పరీక్షకు 6 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట, నాగర్‌కర్నూల్ జవహర్ నవోదయ విద్యాలయ, వట్టెంలలో ఏర్పాటు చేసిన అన్ని పరీక్ష కేంద్రాలను మండల తహసీల్దార్ జనంపల్లి శ్రీరాములు పరీక్ష కేంద్రాలను సందర్శించారు. వివిధ ప్రాంతాల రెవిన్యూ, విద్యాశాఖ అధికారులు సందర్శించారు. పరీక్ష నిర్వహణపై వారు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాటు చేయగా, వైద్య శాఖ ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసింది. ఈ ప్రవేశ పరీక్ష సజావుగా జరిగేందుకు మొదటి నుంచి సహ కరిస్తున్న జిల్లా రెవిన్యూ, పోలీసు, విద్యాధికారులకు, విద్యాశాఖ అధికారులకు ప్రిన్సిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా : ఎస్సై

నవతెలంగాణ - ఊరుకొండ



మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు సాయ శక్తుల కృషి చేశారని.. ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని ఊరుకొండ నూతన ఎస్సై పి.కృష్ణదేవ అన్నారు. శనివారం ఊరుకొండ ఎస్సైగా ఆయన పదవి బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఊరుకొండ ఎస్సైగా పనిచేసిన వీరబాబు బదిలీపై వెళ్ళగా.. 2018 బ్యాచ్‌కు చెందిన కృష్ణదేవ చారకొండ, కోదండాపూర్, నారాయణపేట రూరల్, కొల్లాపూర్ ఎస్సైగా పనిచేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలం లో ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపర మైన చర్యలు తీసుకుంటామన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, ట్రాఫిక్ రూల్స్ ప్రకారం వాహనాలు నడపాలన్నారు. అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు తారసపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆన్‌లైన్ మోసాలకు, సైబర్ నేరాలకు గురికాకుండా పోలీసుల సలహాలు సూచనలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

ప్రతి విద్యార్థి వార్షిక పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచే విధంగా చూడాలి

- రాష్ట్రం మోడల్ పాఠశాలల డైరెక్టర్ శ్రీనివాసాచారి

నవతెలంగాణ-వెల్దండ

10, 11, 12వ తరగతులలో ప్రతి విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్రం మోడల్ పాఠశాలల డైరెక్టర్ శ్రీనివాసాచారి అన్నారు. శనివారం డిప్యూటీ అసిస్టెంట్ డైరెక్టర్ దుర్గాప్రసాద్‌తో కలిసి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో పాల్గొని విద్యార్థులనుదేశించి పలు సూచనలు సలహాలు అందజేశారు.

వార్షిక పరీక్షలకు ఎలా ప్రిపేర్ కావాలో మెలుకువలు నేర్పించారు. అనం తరం పాఠశాల రికార్డులను పరిశీలించి ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు పరీక్షల్లో పాటించే మెలకువలు నేర్పిం చాలని సూచించారు. మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించి విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రుడు, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, అధ్యాపక బృందం తదితరులున్నారు.



జమ్మూ కాశ్మీర్ బార్డర్‌లో ఎస్సైగా నిరంజన్

- హర్షం వ్యక్తం చేసిన మండల ప్రజలు

నవతెలంగాణ - ఊరుకొండ



ఊరుకొండ మండల్ మాదారం గ్రామానికి చెందిన అంకూరి నిరంజన్ జమ్మూ కాశ్మీర్ బార్డర్ లో గత కొన్నేల్లుగా విధులు నిర్వహిస్తూ శనివారం సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందినట్లు ఆయన తెలిపారు. ఊరుకొండ మండలం మాదారం గ్రామానికి చెందిన అంకూరి నిరంజన్ జమ్మూ కాశ్మీర్ బార్డర్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందడం పట్ల ఊరుకొండ మండల ప్రజలు, మాదారం గ్రామ ప్రజలు, కుల సంఘాల నాయకులు, తోటి స్నేహితులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు కోరారు.

108లో మహిళ ప్రసవం

నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని అజలాపూర్ గ్రామానికి చెందిన మమత అనే మహిళ శనివారం ఉదయం 108 వాహనంలో ప్రసవించింది. మండల పరిధిలోని అజలాపూర్ గ్రామానికి చెందిన మమత పురిటి నొప్పులతో బాధపడుతున్నట్లు 108 వాహనానికి సమాచారం రావడంతో 108 సిబ్బంది వెంటనే ఉటావుటిన అజలాపూర్ గ్రామానికి చేరుకుని మమత ని తీసుకొని కల్వకుర్తికి ఆసుపత్రికి వెళుతుండగా మార్గం మధ్యలో వెల్దండ సమీపంలో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. మగ బిడ్డకు జన్మనిచ్చిన మమతను కలవకుర్తి ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందించారు. 108 వాహనంలో డెలివరీ చేసిన సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.





మహాధర్నాను జయప్రదం చేయండి : సీఐటీయూ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటస్వామి, వివి.నరసింహ జోగులాంబ గద్వాల జిల్లా కార్మికులు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రస్తుత బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఈనెల 10న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. బడ్జెట్‌లో కార్మికులకు కనీస వేతనాల పెంపుదల గురించి శ్రామికుల ఆదాయాల పెరుగుదలకు సంబంధించి గాని ఎటువంటి ప్రతిపాదనలు లేవని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు ఉపాధి కల్పించి ఆదాయాన్ని పెంచే పద్ధతుల్లో చేయకపోగా లేబర్ కోడ్స్‌ని అమలులోకి తెచ్చి శ్రమదోపిడి విధానాన్ని పెంచి కార్మికుల ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే ప్రయత్నం జరుగుతుందని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని కుదించి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు శక్తులకు అప్పగించి ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడి ఉపసంహరణలు పెద్ద ఎత్తున చేయబోతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్ వల్ల కార్మికుల ఆదాయాలు గణనీయంగా పడిపోయి ఉపాధి, కొనుగోలు శక్తి సన్నగిల్లి అంతిమంగా దేశ ఆర్థిక అభివృద్ధి పై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై కాంగ్రెస్ పోరాటం చేయడం లేదని క్షేత్ర స్థాయిలో కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టే ప్రయత్నాలు చేయకపోవడం దారుణమని విమర్శించారు. కనీసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లోనైనా ప్రజలు, కార్మికుల ఉపాధి పెంచి ప్రజా సంక్షేమానికి అధికంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సవరించి కార్మిక ప్రజా సంక్షేమానికి అధిక నిధులకు కేటాయించాలని జరిగే ఈ మహా ధర్నాకు జిల్లాలోని కార్మికులు రైతులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, నాయకులు దేవదాసు, మేకల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ జెండర్లు వసూళ్లకు పాల్పడితే కేసులు

- సీఐ టంగుటూరి శ్రీను



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలో ట్రాన్స్ జెండర్ల ఆగడాలు మితిమీరి పోయాయని గద్వాల సీఐ టంగుటూరి శ్రీను మండిపడ్డారు. శనివారం జిల్లా కేంద్రంలో ట్రాన్స్ జెండర్‌లతో సమావేశం నిర్వ హించారు. బలవంతపు వసూళ్లు చేయకూ డదని హెచ్చరించారు. శుభకార్యాలలో ఇండ్లకు వెళ్లి హల్చల్ చేయడం వంటి పనులు చేయకూడద న్నారు. ఆగడాలు ఆపకుంటే కఠినంగా చర్యలు ఉంటాయని, కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

తెలుగు ముదిరాజులే తెలంగాణ మూలవాసులు

నవతెలంగాణ-బిజినేపల్లి

తెలంగాణ ప్రాంతంలో తెలుగు ముదిరాజుల మనుగడ అత్యధిక శాతం ఉండడంతోనే ఈ ప్రాంత మూల వాసులైన తెలుగు ముదిరాజుల పేరేతోనే తెలంగాణ పేరు వచ్చిందని ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్ మోహన్ ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో శనివారం జిల్లా మత్స్యకార సహకార సంఘం క్యాలెండర్‌ను మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గం గనమోని కిరణ్, జిల్లా మత్స్యకార సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు వాకిటి అంజనేయులు, ప్రొఫెసర్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్లతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్,..మత్స్యకార సహకార సంఘం డైరెక్టర్లు మంజుల రాములు, మస్కూరి బంగారయ్య, మాజీ సర్పంచ్ అవంతి శంకర్, తిరుపతయ్య, ఇండ్ల శ్రీనివాసులు, గంగనమోని రాములు, సొప్పరి బాలస్వామి తిరుపతయ్య చంద్రమౌళి సందు యాదగిరి తదితరులు ఉన్నారు.

గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ -వెల్దండ

వెల్దండ మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయంలో నెలకొన్న మురుగు కంపు సమస్య పరిష్కరించాలని కోరుతూ విద్యార్థుల తల్లిద ండ్రులు శనివారం వెల్దండ తాహ సీల్దార్ కార్తీక్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. రెండవ శనివారం కావడంతో వసతి గృహానికి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు వసతి గృహం ఎదుట నెలకొన్న మురుగు సమస్య తో తమ పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రహించారు. సమస్య పరిష్కారానికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయం చేరుకొని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు వెంకటయ్య, అశోక్, మల్లేష్,జమ్ములు, పరశురాములు, రమేష్, బాలస్వామి, సైదులు, వెంకటయ్య, వినోద్, సీనయ్య తదితరులున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

నవతెలంగాణ-ఊట్కూర్

ఊట్కూరు మండలం బిజ్వార్ గ్రామానికి చెందిన నాగార్జున గౌడ్ కు 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గౌరవ మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు శనివారం లబ్ధిదారు కి అందజేశారుఈ కార్యక్రమంలో రాయికోడ్ ఆనంద్ మక్తల్ మాజీ ఉపసర్పంచ్ కట్ట సురేష్ బిజ్వార్ గ్రామ నాయకులు నాగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



నవతెలంగాణ-ఊట్కూర్

మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలోని యూపీఎస్ పాఠశాల చిన్న పొర్ల గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ తెలుగు ఉర్దూ మీడియం పాఠశాలలకు శనివారం ఎంపీడీవో ధనంజయ గౌడ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగదిలను నిల్వ ఉన్న బియ్యాన్ని పరిశీలించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం పండించాలని వంట నిర్వాహకులకు సూచించారు. అలాగే పాఠశాలల్లోని రిజిస్టర్లను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల సందర్శించిన ఎంపీడీవో రాబోయే స్థానిక ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి మల్లేపల్లి చిన్న పొర్ల తదితర గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో ధనంజయ గౌడ్ శనివారం సందర్శించి పరిశీలించారు.

విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి



నవతెలంగాణ-మక్తల్

జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థు లందరికీ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసే విధంగా చర్యలు తీసుకో వాలని కార్ని ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ తిరుపతి తెలిపారు. శనివారం మక్తల్ పట్టణం లో జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల్లో 1 - 19 సంవత్సరాల లోపు విద్యార్థులందరికీ నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. అలాగే హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు కూడా వేసుకునేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మండల విద్యాధి.కారి అనిల్‌గౌడ్ కార్ని కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ వెంకటయ్య పాల్గొన్నారు.

సెల్ ఫోన్లు పోతే సీఈఐఆర్ యాప్‌లో నమోదు చేసుకోవాలి

- రూరల్ ఎస్సై శ్రీకాంత్



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

ప్రజలకు ఎంతో ఉపయోగం ఉన్న సీఈఐఆర్ యాప్ ను వినియోగించాలని, సెల్ ఫోన్లు పోతే అందులో వివరాలు నమోదు చేస్తే పోలీసులు స్వాధీనం చేసుకొని అప్పగిస్తారని రూరల్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.శనివారం ఆయన తన పోలీస్ కార్యాలయంలో 12 మంది బాధితులకు సెల్ ఫోన్లు అప్పగించారు. అనంతరం విలేకరులతో రూరల్ ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం టెలికం సంస్థ ద్వారా సీఈఐఆర్ యాప్ తీసుకొచ్చిందని, ఇది ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు. ఒకవేళ మన సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, పోయినా కూడా సీఈఐఆర్ యాప్‌లో వివరాలు నమోదు చేస్తే ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని పోలీసులు స్వాధీనం చేసుకొని తిరిగి అప్పగిస్తారని తెలిపారు. గతంలో ఈ యాప్ ద్వారా చాలా మంది బాధితులకు సెల్ ఫోన్లు అప్పగించామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రభాకర్, రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధరణి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పెండింగ్‌లో ఉన్న ధరణీ దరఖాస్తులను పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి నారాయణ తహసీల్దార్లకు ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అన్ని మండలాల తహసీల్దార్లతో పెండింగ్ ధరణి, మీ సేవ కేంద్రాలలో దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ధరణి, ప్రజావాణి, మీ సేవ కేంద్రంలోని దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్లకు ఆదేశించారు. కుల, ఆదాయ సర్టిఫికేట్లు, ఓబీసీ సర్టిఫికేట్లపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. కొత్త రేషన్ కార్డ్స్ పొందిన కుటుంబాల వివరాలను జాత చేయాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. మీ సేవ కేంద్రాల ద్వారా బర్త్, డెత్ సర్టిఫికెట్లు నిర్దేశిత కాల పరిమితిలో అందేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాదీ ముబారక్, కళ్యాణి లక్ష్మికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సీఎం గ్రీవెన్స్ ఫిర్యాదులను, ఎక్స్ సర్వీస్ మాన్, ఫ్రీడం ఫైటర్‌కు సంబంధించిన నో అబ్జక్షన్ సర్టిఫికెట్స్ త్వరగా పరిశీలించి పూర్తి చేయాలని అన్నారు. మాడ్యూల్ 33 కు సంబంధించి పూర్తి చేయడం, ప్రొహిబిటెడ్ ల్యాండ్ దరఖాస్తులను, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యాచరణను అన్ని మండలాల తహసీల్దార్లు తప్పని సరిగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అందించిన అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డీఓ శ్రీనివాస రావు, ఎఓ నరేందర్, పౌర సరఫరా అధికారి స్వామి కుమార్, జిల్లా సర్వేయర్ రామ్

ప్రభుత్వ పథకాలపై మహిళలకు అవగాహన



గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం ప్రవేశ పెట్టే పథకాలపై అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ (రెవెన్యూ), నర్సింగరావు(ఎల్‌బి), కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్‌లకు తెలిపారు. శనివారం ఐడీఓసీలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సంఘాల బలోపేతానికి సీఆర్పీ (Community Resource Person) వ్యూహం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సంఘాల శక్తిని పెంచడం, సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించడం, స్థానిక సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడంలో సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ కార్యక్రమం ద్వారా సీఆర్పీ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు సంబంధిత గ్రామాలకు వెళ్లి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. గత విజయాలను పంచుకోవడం, గ్రామాల్లో తలెత్తే చిన్న సమస్యలను తక్షణమే పరిష్కరించడంలో సహాయం చేయాలన్నారు. సంఘాలలో సభ్యత్వాన్ని పెంచడంతో పాటు సభ్యుల మధ్య ఐక్యతను పెంపొందించడం వలన గ్రామాల్లో సామాజిక చైతన్యం పెరుగుతుందన్నారు. సంఘాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు, ఆర్థిక వనరులు పెరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఏపీడి నరసింహులు, మహిళా సంఘాల అధ్యక్షురాలు సంగీత, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు

రైతులకు సాగునీటి అవసరాలు తీర్చుతాం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
- కాలువలలో నీటి ప్రవాసం పరిశీలన
- చివరి ఆయకట్టు వరకు నీళ్లు అదిస్తాం



నవతెలంగాణ-గట్టు

రైతులకు సాగునీటి అవసరాలు తీర్చుతామని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండల పర్యటనలో భాగంగా గొర్లఖాన్ దొడ్డి గ్రామ సమీపంలోని కాల్వలను నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సాగునీటికి నీళ్ల కొరత ఏర్పడిన దృశ్య ఇటీవలే కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నందు కర్ణాటక ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రిని తెలంగాణ రాష్ట్ర, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు సహచర ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి వెళ్లి విజ్ఞప్తి చేసి తెలంగాణలోని రైతులకు నారాయణపూర్ డ్యామ్ ద్వారా ఐదు టీఎంసీలు నీటిని విడుదల చేయాలని కోరారు దీనికి కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం, సీఎం సానుకూలంగా స్పందించి నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేస్తామని తెలిపారు. సోమవారం నాటికి కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం నీటిని విడుదల చేసి ప్రాజెక్టుగా రిజర్వాయర్లకు కాలువలకు నీళ్లను విడుదల చేయడం జరుగుతుంది. కావున రైతులకు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు.

అధైర్య పడకండి ప్రతి ఒక్కరికి ప్రతి ఎకరానికి చివరి ఆయకట్టు వరకు నీళ్లను అందించే విధంగా కృషి చేయడం జరుగు తుంది. వార బంధి ద్వారా దశలవారీగా రైతులకు పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించి ప్రతి ఒక్క రైతును కాపాడుకునే బాధ్యత నాదని పేర్కొన్నారు.

ప్రతి ఎకరానికి చివరి ఆయ కట్టు వరకు నీళ్లను అందించే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, నాయకులు గద్వాల తిమ్మప్ప చంద్రశేఖర్, కృష్ణయ్య గౌడ్, రామకృష్ణ నాయుడు, మధుసూదన్ రెడ్డి, తిమ్మప్ప, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు గొప్ప వరం-మహిళా సమ్మన్ సేవింగ్ సర్టిఫికెట్

- తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు ఎల్.సైదా నాయక్
- రెండు సంవత్సరాలకు గాను ఆకర్షణీయమైన వడ్డీ రేటు



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

గద్వాల స్థానిక ప్రధాన తపాలా కార్యాలయంలో శనివారం మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్ (యం.యస్.యస్.సి) ఖాతాకు సంబంధించిన కర పత్రాలు, గోడ పత్రికలను మహిళా ఉద్యోగి కె.కళావతి పోస్ట్ మాస్టర్ గద్వాల్ హెచ్.ఓ చేతుల మీదగా జారీ చేయడం జరిగిందని తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు సైదా నాయక్ తెలిపారు. యం.యస్.యస్.సి ఖాతా 2023 సంవత్సరపు కేంద్ర బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త పొదుపు పథకం ప్రత్యేకంగా మహిళల కోసం ప్రవేశపెట్టబడింది. ఈ పథకానికి కనీస పెట్టుబడి రూ. 1,000 గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు పెట్టుబడి చేసుకోవచ్చు.

ఈ పథకానికి రెండు సంవత్సరాల పెట్టుబడి గాను ప్రస్తుత ఆకర్షణమైన వడ్డీ రేటు రూ.7.5 శాతం గా ఉన్నది. ఈ ఖాతా మహిళలకు రక్షణ కల్పించడం కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినది. కావున ఇట్టి ఖాతాలో మహిళలు ఖాతా తెరుచుటకు ఆఖరి తేదీ 31 మార్చ్ 2025 వరకు గడువు ఉన్నది. కావున మహిళా సోదరీమణులందరూ ఇట్టి తపాలా శాఖ మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎల్.సైదా నాయక్ తపాల శాఖ సహాయ పర్యవేక్షకులు వారు ఒక ప్రకటనలో తెలియజేసినారు.

ఈ యం.యస్.యస్.సి ఖాతా కరపత్రాలు గోడ పత్రికలు జారీ కార్యక్రమంలో మద్దమ్మ ఎంటీఎస్, బుజ్జి డాక్ సేవక్, రాజశేఖర్ పి.ఏ, బసంత్ రెడ్డి డి.పి యం, సుబ్రహ్మణ్యం పి.ఏ, ప్రశాంత్ పి.ఏ, మైసయ్య పి.ఏ, భాను ప్రసాద్ పి.ఏ, జగదీష్ డాక్ సేవక్, ఇస్మాయిల్ డాక్ సేవక్ గద్వాల్ ప్రధాన తపాలా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలన కాదు.. దరఖాస్తుల పాలన : బీఆర్ఎస్వీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కెసిఆర్ ఆయంలో 6, 47, 479 రేషన్ కార్డులు ఇచ్చారని, పరిపాలన చేతకాక చెప్పిన పథకాల అమలు చేయక, 6 గారంటీలకు పంగనామాలు పెట్టి, 420 మోసాలతో రోజు జనాలలో తిట్ల దండకంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఊరేగుతున్నారని బీఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. ఐజ మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడు. కాంగ్రెస్ పాలన దరఖాస్తుల పాలనగా మారింది. ప్రతి పథకానికి పదేపదే దరఖాస్తు లు తీసుకోవడం సిగ్గుచేటు. తాజాగా రేషన్ కార్డు కోసం మళ్ళీ మీ సేవ ద్వారా దరఖాస్తు స్వీకరణను తీవ్రంగా ప్రజలు మండిపడుతున్నారన్నారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు ఆహ్వానించడం ఇది మూడోసారి. ఇంతకుముందు ప్రజాపాలన పేరుతో గత జనవరి లో దరఖాస్తు స్వీకరించారు ఇటీవల గ్రామ సభల పేరుతో మళ్ళి దరఖాస్తు తీసుకున్నారు. ఇప్పుడు మళ్ళీ మీ సేవ ద్వారా మూడోసారి దరఖాస్తు స్వీకరి ంచాలని నిర్ణయించడం ఇది ఎంతవరకు కరెక్ట్.

పాత దరఖాస్తులు ఏమైనట్టు.?

రేషన్ కార్డుల కోసం ఇంతకుముందు తీసుకున్న దరఖాస్తులు ఏమయ్యా అని ప్రశ్నించారు. మొదటిసారి కొత్త కార్డులు పాత కార్డు చేరుకున్న మార్పుల కోసం 18 లక్షల వరకు దరఖాస్తులు వచ్చినట్టు తెలిసింది ఇటీవల గ్రామ సభలో రేషన్ కార్డులు ఇందిర మైండ్లు ఆత్మీయ భరోసా పథకాలకు దరఖాస్తులను తీసుకొని అర్హులను గుర్తించినట్టు ప్రకటించింది, గ్రామ సభ ద్వారా సుమారు 6 లక్షల కొత్త కార్డులు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపింది. కానీ వారికి రేషన్ కార్డు ఇవ్వలేదు ఇప్పుడు కొత్తగా దరఖాస్తు స్వీకరణకు నిర్ణయించడంతో గ్రామసభల్లో అర్హులుగా గుర్తించిన వారి పరిస్థితి ఏంటి.? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇంకా ఎన్నిరోజులు దరఖాస్తుల పేరుతో ప్రజలను మోసం చేస్తారని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి మండల అధ్యక్షుడు మత్తాలి, మాధవ్, పర్శ రాముడు తదితరులు పాల్గొన్నారు.

10వ తేదీన మహాధర్నను విజయవంతం చేయండి



నవతెలంగాణ -నారాయణపేట

ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన యూనియన్ బడ్జెట్ కార్మికు లకు, కర్షకులకు, ఈ దేశ ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నదని మధ్య తరగతి, సంపన్న వర్గాలకు పారిశ్రామిక వేత్తలకు మేలు కలిగించే బడ్జెట్ గా ఉన్నదని జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాల యంలో శనివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జి వెంకట్రా మిరెడ్డి అన్నారు. సీఐటీయూ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయంలో శనివారం రోజు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయూజిల్లా అధ్యక్షులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ ప్రసంగించారు.కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ ఫిబ్రవరి 10న హైదరాబాదులోని ఇందిరా పార్క్ దగ్గర జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప, జిల్లా ఉపాధ్య క్షులు జోషి, ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాల మణి, ఉపాధి హమీ పథకం క్షేత్ర సహాయకుల సంఘం రాష్ట్ర నేత కాశీనాథ్, రైతు సంఘం జిల్లా నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ నారాయణపేట

నారాయణపేట మండలం అప్పిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన అనం తయ్య అనే వ్యక్తి చుట్టుపక్కల ఇళ్ల నుండి రేషన్ బియ్యం సేకరించి పట్టణంలోని సుభాష్ రోడ్ లో గల రేకుల షెడ్డులో నిల్వ చేస్తుంటే పేట టాస్క్ ఫోర్స్, నారా యణ పేట పోలీసులు సం యుక్తంగా దాడులు నిర్వ హించి 20 బ్యాగ్ లు (10) క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. డిటి కాలప్ప పంచనామా అనంతరం అనంతయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ అంజిలయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో అక్రమంగా పీడీఎస్ రైస్ నిల్వ ఉంచిన, రవాణా చేసిన, ఇతరులకు అమ్మిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

చాగదొన, బోయగూడెం గ్రామాల సందర్శన



నవతెలంగాణ-గట్టు

మండల పరిధిలోని చాగదోన, బోయిల గూడెం గ్రామాలలో శనివారం గద్వాల డీఎస్పీ మొగులయ్య ఎస్సీ, ఎస్టీ కేసులలో దర్యాప్తులో భాగంగా ఆ గ్రామా లను సందర్శించారు. ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించిన విచారణ చేపట్టారు. గ్రామాలలో ఉన్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు గట్టు ఎస్సై కేటీ.మల్లేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ



నవతెలంగాణ-ధరూర్

గద్వాల పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో శశికళ రూ.60వేలు, పావని రూ.18వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంజిపేట్ శంకర్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, మధుసూదన్ బాబు, పులి పాటి వెంకటేష్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, డిటిడిసి నర్సింహులు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, డి.ఆర్.శ్రీధర్, పెద్దొడ్డి రామకృష్ణ, బోరుబండి వీరన్న, ఈశ్వర్, కౌసర్ బేగ్ తదితరులు ఉన్నారు.

తారకేశ్వరి దేవి జాతరలో గొంగళ్ల రంజిత్ కుమార్



నవతెలంగాణ-ధరూర్

కె.టి.దొడ్డి మండలంలోని పాతపాలెం గ్రామంలో తారకేశ్వరి దేవి 45వ జాతర మహోత్సవం సందర్భంగానడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై దర్శించుకున్నారు. అనంతరం గ్రామ నాయకులు గొంగళ్ల రంజిత్ కుమార్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్ర మంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయ కులు జమ్మన్న, ధరూర్ మండల అధ్యక్షులు నెట్టెంపాడు గోవింద్, ధరూర్, మల్ద కల్ మండల ఉపాధ్యక్షులు మునెప్ప, అడివి ఆంజనేయులు, ప్రేమ్ రాజ్, కార్య దర్శి రాము, లక్ష్మన్న, ఆశన్న, నేతన్న, భూపతి నాయుడు, గోపాల్, అమ్రేష్, రమేష్, అంజి, నాగేష్, సర్వేష్, సుదర్శన్, గ్రామ నాయకులు సుభాష్, యము నప్ప, బట్టు రంగస్వామి, వై.వెంకటేష్, ఉదయ్, ఎనుముల కర్రెప్ప, ఎం.రంగ స్వామి, నాయకులు వన్నప్ప, స్వామి, రేణప్ప తదితరులున్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు



నవతెలంగాణ -నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని అయ్యవారి పల్లి గ్రామ శివారులో కొంతమంది డబ్బులు పందెం కాశి రహస్యంగా పేకాట ఆడు తుండగా నమ్మదగిన సమా చారం మేరకు దామరగిద్ద ఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బంది ఆకస్మికంగా దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న పది మందిని పట్టు కొని వారి వద్ద నుంచి రూ.17,500, 7 సెల్ ఫోన్లను, 10 ద్విచక్ర వాహనాలు, ఒక షిఫ్ట్ డిజైర్ కారు, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని పదిమంది వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై రాజు శనివారం తెలిపారు.

విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి



నవతెలంగాణ నారాయణపేట

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి రాబోయే బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేయాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు ముందు శనివారం నిరసన తెలిపారు.ఈ నిరసన కార్యక్ర మానికి ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడుతూ సమాజంలోని కుల మత లింగ అసమానతులను ఆధి పత్యాలను విద్యారంగం మాత్రమే రూపు మాప గలదని, అందరికీ విద్య అందాలంటే ప్రభుత్వ విద్యారంగం ద్వారానే సాధ్యమవుతుందని దానికి ప్రత్యామ్నాయం ప్రైవేటు కార్పొరేటు విద్యా వ్యవస్థ కాజాలదు అని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో విద్యారంగాన్ని పూర్తిగా ధ్వంసం చేసిందని అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రజలు పౌర సమాజం ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని కోరుతుందన్నారు. రాబోయే బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని, లేనిచో విద్యా పరిరక్షణ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. అనంతరం విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యం లో వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ కార్యాలయ ఏవో కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప, ఉపాధ్యక్షులు గజలప్ప, ఉదయ్ కుమార్, వెంకటప్ప నాయకులు అశోక్ కుమార్, ఏ.రామకృష్ణ, డిటిఎఫ్ బాధ్యులు పరంధాములు, స్పందన, పిడిఎస్యు నాయకులు సాయికుమార్, అజయ్, మహేష్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.